

# కాంగ్రెస్ శ్రేణుల సంబురాలు

- డీసీసీ అధ్యక్షులుగా పొడెం వీరయ్య, పీసీసీ జనరల్ సెక్రెటరీగా ఎడవల్లి నియామకం పట్ల హర్షం
- కొత్తగూడెం, పాల్వంచ పట్టణాల్లో కేక్ కట్ చేసి బాణా సంచా కాల్చిన పార్టీ నాయకులు



**శామ్, డిసెంబర్10(కెరటం ప్రతినిధి)**

పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగరావు ఆధ్వర్యంలో డీసీసీ అధ్యక్షులుగా పొడెం వీరయ్య, పీసీసీ జనరల్ సెక్రెటరీగా ఎడవల్లి కృష్ణ నియామకం పట్ల కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు కేక్ తీనిపించుకున్నారు. అనంతరం బాణసంచా కాల్చి హర్షం వ్యక్తం చేశారు. అనంతరం పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగరావు మాట్లాడుతూ నీతి, నిజాయితీ, నిస్వార్థపరులు, పార్టీకి కట్టుబడి ఉన్న పొడెం వీరయ్య, ఎడవల్లి కృష్ణలకు పదవులు రావడం చాలా సంతోషంగా ఉందని, ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ, ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, సి.ఎల్.పి నేత భట్టి విక్రమార్క,మాజీ కేంద్ర మంత్రి రేణుకా చౌదరి, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమములో సీనియర్ కాంగ్రెస్ నాయకులు వీరయ్య చౌదరి, బద్దీ కిషోర్, పైడిపల్లి మనోహర్, బీసీ సెల్ పట్టణ నాయకులు లోగాని మురళి, అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పునేమ్ అనుదీప్, కొత్తగూడెం సోషల్ మీడియా కో-కో ఆర్డినేటర్ షఫీ, యూత్ నాయకులు య మ్మన భాను తేజ,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## కొత్తగూడెంలో సంబురాలు..

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాయల శాంతయ్య ఆధ్వర్యంలో డీసీసీ అధ్యక్షులుగా పొడెం వీరయ్య, పీసీసీ జనరల్ సెక్రెటరీగా ఎడవల్లి కృష్ణ నియామకం పట్ల కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు కేక్ తీనిపించుకున్నారు. అనంతరం బాణసంచా కాల్చి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాయల శాంతయ్య మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పనిచేసే నాయకులకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ పెద్ద పీట వేస్తుందని మరోమారు నిరూపితం అయ్యిందని, ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ, ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, సి.ఎల్.పి నేత భట్టి విక్రమార్క,మాజీ కేంద్రమంత్రి రేణుకా చౌదరి, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్త గూడెం పట్టణ అధ్యక్షులు బొమ్మిడి మల్లికార్జున్, చుంచుపల్లి మండల అధ్యక్షులు ఆంథోనీ పాల్, బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు, లక్ష్మీదేవిపల్లి ఎస్సీ సెల్ అధ్యక్షులు కొప్పుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పీసీసీ ఉపాధ్యక్షునిగా పోట్ల నాగేశ్వరరావు

**శామ్, డిసెంబర్10(కెరటం ప్రతినిధి)**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షునిగా టీపీసీసీ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావును నియమిస్తూ ఏఐసీసీ నిర్ణయం తీసుకుంది. ఈ సందర్భంగా టీపీసీసీ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షునిగా బాధ్యతలు ఇచ్చిన సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్కకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. తనకు ఇచ్చిన బాధ్యతను కాంగ్రెస్ పార్టీకి కట్టుబడి



సక్రమంగా నిర్వర్తిస్తానని, కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్తానని చెప్పారు. దేశంలో, రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ రుణపడి ఉంటానని టీపీసీసీ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు తెలిపారు.కాగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షునిగా టీపీసీసీ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావును నియమించడం పట్ల పలువురి కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పోట్ల నాగేశ్వరరావుకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అభినందనలు తెలిపిన వారిలో టీపీసీసీ సభ్యులు, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ జే.బి. శౌరి, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ మోతుకూరి ధర్మారావు, 29వ వార్డు కౌన్సిలర్ తంగెళ్ల లక్ష్మణ్, గరీబ్ పేట ఎంపీటీసీ కసనబోయిన భద్రం, కొత్తగూడెం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం రాజశేఖర్, కాంగ్రెస్ మైనారిటీ నాయకులు మహమ్మద్ గౌస్‌తో పాటు పలువురి సీనియర్ కాంగ్రెస్ నాయకులు అభినందనలు తెలిపారు.

# పీసీసీ జనరల్ సెక్రటరీగా తాటి

**శామ్, డిసెంబర్10(కెరటం ప్రతినిధి)**



పీసీసీ జనరల్ సెక్రటరీగా అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లుని నియమిస్తూ ఏఐసీసీ నిర్ణయం తీసుకుంది. ఈ సందర్భంగా తాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో పీసీసీ జనరల్ సెక్రటరీ బాధ్యతలు ఇచ్చిన సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డికి గార్లకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. తనకు ఇచ్చిన బాధ్యతను కాంగ్రెస్ పార్టీకి కట్టుబడి సక్రమంగా నిర్వర్తిస్తానని, కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్తానని చెప్పారు. దేశంలో, రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. తన నియామకానికి సహకరించిన కేంద్ర మాజీ మంత్రి రేణుకాచౌదరి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, డీసీసీ అధ్యక్షుడు పొదెం వీరయ్యకుకు రుణపడి ఉంటానని అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు తెలిపారు.




## మనిషి మనుగడ కాపాడుకోవడానికి

# హక్కులు సహకరిస్తాయి

- కొత్తగూడెం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి జి.భానుమతి
- ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా న్యాయ చైతన్య కార్యక్రమం

**శామ్, డిసెంబర్10(కెరటం ప్రతినిధి)**




మనిషి స్వతంత్రంగా జీవించి, తన మనుగడ కాపాడుకోవడానికి హక్కులు సహకరిస్తాయని కొత్తగూడెం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి జి.భానుమతి అన్నారు. శనివారం మండల లీగల్ సర్వీసెస్ కమిటీ కొత్తగూడం ఆధ్వర్యంలో ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ అప్లైడ్ రెసిడెన్షియల్ కాలేజీ, రామవరంలో న్యాయ చైతన్య కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సీనియర్ సివిల్ జి.భానుమతి ప్రసంగిస్తూ.. మానవ హక్కుల పట్ల ప్రజలను చైతన్యం కల్పించే ఉద్దేశంతో ప్రపంచంలోని ప్రతి ఒక్కరూ ఎలాంటి వివక్ష లేకుండా సమాన హక్కులతో జీవించాలని ఐక్యరాజ్యసమితి ప్రతి సంవత్సరం మానవహక్కుల దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగ డిసెంబర్ 10న నిర్వహిస్తున్నారని న్యాయమూర్తి తెలిపారు. మానవుడి జీవనాభివృద్ధికి హక్కులు దోహదపడతాయని, మానవ హక్కుల పరిరక్షణకు సంబంధిత కమిషన్ బాధ్యత వహిస్తుంది ఈ సందర్భంగ అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది రమేష్ కుమార్ మక్కడ్, జాయింట్ సెక్రెటరీ మునిగడప వెంకటేశ్వర్లు, లీగల్ సర్వీసెస్ సభ్యుడు రాజమల్లు, కె.పుల్లయ్య, సాదిక్ పాషా, ప్రిన్సిపల్ స్రవంతి, ప్రియాంక, భూక్య శ్రీనివాస్, జలీల్ తదితరులు పాల్గొన్నారు.

